# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL REACHING NATIONS SINCE 1969

1969 TO 2029

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 OCTOBER No. 11


## THE HOLY BIBLE

Please memorize this portion

### కీర్తనలు 29:1-9

1. దైవపుత్రులారా, యెహోవాకు ఆరోపించుడి ప్రభావ మహాత్మ్యములను యెహోవాకు ఆరోపించుడి.
2. యెహోవా నామమునకు చెందవలసిన ప్రభావమును ఆయనకు ఆరోపించుడి ప్రతిష్ఠితములగు ఆభరణములను ధరించుకొని ఆయన యెదుట సాగిలపడుడి.
3. యెహోవా స్వరము జలములమీద వినబడుచున్నది మహిమగల దేవుడు ఉరుమువలె గర్జించుచున్నాడు. మహాజలములమీద యెహోవా సంచరించుచున్నాడు.
4. యెహోవా స్వరము బలమైనది యెహోవా స్వరము ప్రభావముగలది.
5. యెహోవా స్వరము దేవదారు వృక్షములను విరచును యెహోవా లెబానోను దేవదారు వృక్షములను ముక్కలుగా విరచును.
6. దూడవలె అవి గంతులు వేయునట్లు ఆయన చేయును లెబానోనును షిర్యోనును గురుపోతు పిల్లవలె గంతులు వేయునట్లు ఆయన చేయును.
7. యెహోవా స్వరము అగ్నిజ్వాలలను ప్రజ్వలింప చేయుచున్నది.
8. యెహోవా స్వరము అరణ్యమును కదలించును యెహోవా కాదేషు అరణ్యమును కదలించును
9. యెహోవా స్వరము లేళ్లను ఈనజేయును అది ఆకులు రాల్చును. ఆయన ఆలయములో నున్నవన్నియు ఆయనకే ప్రభావము అనుచున్నవి.

# మీ ఆశీర్వాద భవిష్యత్తుయొక్క ఏడు రహస్యములు!!

SEVEN SECRETS of your blessed future!!



సహోదరి. ఏంజెల్




మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో శుభములు.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక ద్వారా ప్రతి నెల మిమ్ములను కలుసుకొనుట అనేది నాకు గొప్ప ఆనందమును అనుగ్రహించుచున్నది. దేవుని కృపచేత మీరు క్షేమముగా ఉన్నారని నేను విశ్వసించుచు మరియు నిరీక్షించుచున్నాను. మనలో కొందరు ప్రస్తుతము ఉత్తమ స్థితిలో లేకపోవచ్చును, అయితే వాస్తవమేమనగా చదువుటకు ఈ మాసపత్రికను నీవు తీసుకోవడము అనేది విశ్వాసపు అడుగు. జ్ఞాపకముంచుకొనుము - దేవుడు ఇప్పటికిని సమస్తమును తన స్వాధీనములో ఉంచుకొనియున్నాడు. ఇది సమాప్తము అని ఆయన చెప్పు వరకు అది సమాప్తము కాలేదు.

గత కొన్ని వారములు, నిన్ను నీవు కాపాడుకొనుము అనే మాటలు నిరంతరము నా హృదయములో జ్ఞాపకమునకు వస్తున్నాయి. నేను దానిమీద అధ్యయనము చేసి దానిపై ప్రతిబింబించాను, మరియు ఆ ఆలోచనలలో కొన్నింటిని మీతో పంచుకోవడానికి ఇష్టపడుచున్నాను.

మనలను మనము కాపాడుకోవాలని బైబిల్ మనకు బోధించుచున్నది. కాపాడుట అనగా రక్షించుట, అప్రమత్తంగా ఉండుట, హెచ్చరికగా ఉండుట, మన చుట్టు ఏమి జరుగుచున్నదో తెలిసియుండుట. ఎక్కడ మనలను మనము కాపాడుకోవాలో ఆ ప్రాముఖ్యమైన ప్రదేశములను మనము చూద్దాము.

తరువాయి భాగము 3వ పేజిలో

ప్రతిధ్వనించు పిలుపు

క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

★ Please Subscribe and Share ★

ECHO OF HIS CALL REACHING NATIONS SINCE 1968

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## from your dearly beloved brother...





### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబడ్డులమైయున్నాము. ఇది అవసరమైన గడియయైయున్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858

E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

YOUTUBE CHANNEL
Echo of His Call

**... ఆయనే నా రక్షణకర్త నా దేవుడు ఇంకను నేనాయనను స్తుతించెదను - కీర్తనలు 42:11**

ప్రభువునందు స్నేహితులారా,

మన రక్షకుడు మరియు ప్రభువైన యేసుక్రీస్తు అమూల్యమైన నామములో మీకు శుభములు!

మనము దేవునికి దగ్గరగా వచ్చుటకు మరియు మన గుణమును మెరుగుపరచుటకు తరచుగా కష్ట పరిస్థితుల ద్వారా నడుచుటకు దేవుడు మనలను అనుమతిస్తాడు అనునది నిజము. 42వ కీర్తనలో, దావీదు అటువంటి పరిస్థితి ద్వారా వెళ్ళుచున్నట్లుగా మనము చూస్తాము. అతడు పర్వతములనుండి లోయలలోనికి, అరణ్యమునుండి నది ప్రక్కలకు, భారభరితమైన హృదయముతో మరియు సమాధానము కొరకు పోరాడుచున్న ఆత్మతో సంచరించాడు. అయినప్పటికీ ఈ పరిస్థితుల మధ్యలో, దేవుని యందు అత్యంత లోతుగా విశ్వసించుమని తన ప్రాణమును హెచ్చరించాడు.

లోతైన విశ్వాసమును కలిగియుండుట అనగా బాధలో దేవుని స్తుతించుట, గందరగోళ పరిస్థితులలో ఆయనను విశ్వసించుట, కష్టముల మధ్యలో ఆయనయందు ఆనందించుట, గాఢమైన చీకటిలో కూడ ఆయన సత్యమును కౌగలించుకొనుట. ఇది నా వ్యక్తిగత అనుభవమై కూడ ఉన్నది, మరియు ప్రభువు దాని ద్వారా మీకు పరిచర్యచేయునని నేను విశ్వసించుచున్నాను.

నిరీక్షణ అనేది వేరైతే, స్తుతి ఫలమవుతుంది. స్తుతి మరియు ఆరాధన మన విశ్వాసముయొక్క వేర్లను లోతులలోనికి నడిపిస్తాయి. కాబట్టి మీరు నిరాశను ఎదుర్కొనుచున్నట్లయితే, అధైర్యపడవద్దు - మీ నిరీక్షణను కోల్పోవద్దు! గట్టిగా పట్టుకొనుము!! ధైర్యముగా ఉండుము!!! దేవునియందు నిరీక్షణను ఉంచుము. అయితే దేవునియందు ఏ విధముగా నిరీక్షణ ఉంచగలను? అని మీరు అడుగవచ్చును, నా జవాబు చాలా సులువైనది. దావీదు ఏమి చేశాడో దానిని చేయుము.

నేను ఇంకను దేవుని స్తుతించెదను. అనారోగ్యములో ఆయనను స్తుతించుము, కృతజ్ఞతతో ఆయనను స్తుతించుము, ఆర్థికసంబంధమైన అధిక భారములను మీరు ఎదుర్కొనుచున్నప్పటికీ. అవమానమునకు గురియగునట్లు ఆయన మిమ్ములను అనుమతించడు. సమస్తము చక్కగా ఉన్నప్పుడు ఆరాధించుట అనేది చాలా సులువు- కృతజ్ఞత. అయితే సమస్తము మనకు వ్యతిరేకముగా ఉన్నప్పుడు దేవుని ఆరాధించుట అనేది దృఢమైన నిరీక్షణకు గుర్తు. దేవుడు అటువంటి విశ్వాసమునందు ఆనందిస్తాడు.

ఇది దావీదు జీవితములో నిజమైయుండెను. దేవుడు అతని శత్రువులను ఓడించాడు మరియు అతడు పోగొట్టుకొనిన సమస్తమును తిరిగి పొందుకొనులాగున చేశాడు. యోబు విషయములో కూడ అదే జరిగినది. యోబు సమస్తమును పోగొట్టుకొన్నప్పటికీ, ముగింపులో దేవుడు అతనిని రెండంతలుగా ఆశీర్వదించాడు. లేఖనము సెలవిచ్చునదేమనగా,...యెహోవా యోబును అంగీకరించెను (యోబు 42:9). తమిళ భాషలో బైబిల్ అనువాదము సెలవిచ్చునదేమనగా, యోబు ముఖమును ప్రభువైన దేవుడు చూశాడు! ఎంతటి ఆశీర్వాద అనుభవము! అదే విధముగా, దేవుడు మిమ్మును కూడ లక్ష్యము చేయుచున్నాడు. ఆయనయందు నిరీక్షణయుంచుము, మరియు మీరు ఆయన మంచితనమును చూచెదరు.

దేవుడు మా పరిచర్యలను సమృద్ధిగా ఆశీర్వదించుచున్నాడు. నిజముగా, యెహోవా నా కాపరి, నాకు లేమి కలుగదు. కీర్తన 23:1. ఈ నెల ప్రభువు మిమ్ములను మరియు నన్ను అటువంటి కృపతో అభిషేకించునని నేను విశ్వసించుచున్నాను మరియు నిశ్చయముగా మనము ఈ విధముగా ప్రకటించగలము. కొదువ కలిగిన వారి మధ్యలో నేను ఉండను.

ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల కొరకు ఆత్మయందు తీవ్రతతో నిరంతరము దయచేసి ప్రార్థించుము, ప్రభువు మిమ్మును బలపరచు విధముగా దయచేసి మీ సహాయముతో మాకు సహకరించండి.

ప్రభువు మిమ్ములను అత్యధికముగా ఆశీర్వదించునుగాక!

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్, E.mail : sam@echoofhiscall.org

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

1వ పేజీ తరువాయి భాగము

## 1. నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము!

అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము. సామెతలు 4:23.

హృదయమునకు హెబ్రీ పదము లెబ్, అది మన ఉద్వేగములకు, ఆలోచనలకు మరియు భావములకు స్థానమును సూచిస్తుంది. మనము ఆలోచించు, కారణమును వెదకు మరియు నిర్ణయములను తీసుకొను స్థలమై యున్నది. ఇందుకోసమే హృదయమును భద్రముగా కాపాడుకొనుము అని బైబిల్ సెలవిచ్చుచున్నది - ఎలయనగా మన హృదయ స్థితి మన పూర్తి జీవితదశను మారుస్తుంది.

మనము ఎవరమో మన హృదయము నిర్వచిస్తుంది. ఇది మన జీవియొక్క సంక్లిష్టఅవయవముగ్రహించుటకు కష్టము, మరియు తరచుగా మనలను మనము గ్రహించుదానికంటే పైగా ఉన్న పరిస్థితి. ఇందుకోసమే దావీదు ప్రార్థించాడు, దేవా, నన్ను పరిశోధించుము అని, ఎలయనగా హృదయము చాలా సంక్లిష్టమైనది, మోసపూరితమైనది మరియు అనిశ్చితమైనది. కేవలము సృష్టికర్తమాత్రమే దానిని నిజముగా పరిశోధించగలడు, దానిలో దాగియున్న చెడుతనమును బయలుపరచి మరియు దానిని పరిశుభ్రపరచగలడు.

మన హృదయము యొక్క పాపపు స్థితిని మాత్రమే కాదు దేవుడు చూచునది అయితే అది తీసికొనివచ్చు మచ్చలను మరియు బాధను కూడ చూస్తాడు. కీర్తనాకారుడు సెలవిచ్చునదేమనగా. యెహోవా, నన్ను పరిశీలించుము, నన్ను పరీక్షించుము నా అంతరింద్రియములను నా హృదయములను పరిశోధించుము- కీర్తన 26:2. మన ఉద్దేశములు మరియు క్రియలు ఎల్లప్పుడు సమలేఖనము కావు. మన దృష్టికి ఏదైతే సరియైనదిగా మరియు పవిత్రమైనదిగా కనిపిస్తుందో అది దేవుని దృష్టిలో పూర్తిగా వ్యతిరేకముగా కనిపిస్తుంది, ప్రభువు ఆత్మను పరిశోధించును.

లేఖనము మనకు జ్ఞాపకము చేయునదేమనగా.

ఒకని ప్రవర్తనను బట్టి వాని క్రియల ఫలముచొప్పున ప్రతికారము చేయుటకు యెహోవా అను నేను హృదయమును పరిశోధించువాడను, అంతరింద్రియములను పరీక్షించువాడను - యిర్మీయా 17:10 ఇందుకోసమే మన హృదయమును ఏది ప్రభావితము చేస్తుందో దాని విషయమై మనము చాలా జాగ్రత్తగా ఉండాలి.

బైబిల్ మనకు తెలియజేయునదేమనగా, నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నింటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము. సామెతలు 4:23. అదే విధముగా సామెతలు 23:7 బోధించునదేమనగా, అట్టివాడు తన అంతర్యములో లెక్కలు చూచుకొను వాడు.

ప్రియమైన దేవుని పిల్లలారా, మీ హృదయములోనికి ఏమి వెళుతుందో దాని విషయమై జాగ్రత్తగా ఉండుము మరియు మెలకువగా ఉండుము - సోషల్ మీడియా, మీరు చదువు పుస్తకములు, మీరు చూచు సినిమాలు, లేక మీ స్నేహితులతో మీరు మాట్లాడు సంభాషణ. ప్రతి ప్రభావము చాలా ప్రాముఖ్యమైనది, ఎలయనగా మీ హృదయము తుదకు మీ జీవిత దశను మార్చివేస్తుంది.

## 2. నీ నోటిని కాపాడుకొనుము!

మనము నోరు అని చెప్పినప్పుడు, నాలుక కూడ భాగమైయున్నది - ఇది శక్తివంతమైన ఆయుధమై యున్నది.

... నాలుకకూడ చిన్న అవయవమైనను బహుగా అతిశయ పడును. ఎంత కొంచెము నిప్పు ఎంత విస్తారమైన అడవిని తగులబెట్టును! నాలుక అగ్నియే, నాలుక మన అవయవములలో ఉంచబడిన పాపప్రపంచమై సర్వ శరీరమునకు మాలిన్యము కలుగజేయుచు, ప్రకృతి చక్రమునకు చిచ్చుపెట్టును, అది నరకముచేత చిచ్చు పెట్టబడును. యాకోబు 3:5,6.

మన నోటినుండి ఏదైతే వస్తుందో అది వ్యక్తిని కట్టుతుంది లేక పడగొట్టుతుంది. ఇందుకోసమే మన మాటల శక్తిని గ్రహించుట అనేది చాలా ప్రాముఖ్యమైనది.

అనేకసార్లు, మనము కోపములో మాట్లాడుతాము మరియు నేను అలా అనలేదు అని మనకుగా మనమే సాకులు చెబుతాము. అనేకసార్లు, మనము ఎక్కువగా ప్రేమించే వ్యక్తులను మనం తేలికగా తీసుకుంటాము - వారిని మన కోపాన్ని చూపించడానికి, కలతలు, నిరాశలు చూపించడానికి వాడుకుంటాము, బాధకరముగా, ఇది తరచుగా కఠినమైన మరియు గాయపరచు మాటల ద్వార బయటకు వస్తుంది.

తిరిగి పోరాడుటకు శక్తిలేని వ్యక్తిపట్ల ఎన్ని సార్లు మన కోపమును మనము తప్పుగా చూపించలేదు?

### బైబిల్ మనలను హెచ్చరిస్తుంది:

నోటిని నాలుకను భద్రము చేసికొనువాడు శ్రమలనుండి తన ప్రాణమును కాపాడుకొనును. - కీర్తనలు 21:23. కీర్తనాకారుడు అందమైన ప్రార్థనను చేశాడు: యెహోవా, నా నోటికి కావలియుంచుము నా పెదవుల ద్వారమునకు కాపు పెట్టుము. కీర్తనలు 141:3.

ఇది మన ప్రార్థనయై కూడ ఉండాలి. మన నోటినుండి వచ్చు ప్రతి మాట విషయములో చాలా జాగ్రత్తగా ఉండాలి.

## 3. మీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము!

మీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము... ప్రసంగి 5:1.

మనము తీసుకొను ప్రతి అడుగు మన గమ్యస్థానమును రూపుదిద్దుతుంది. కాబట్టి, మనము నడుచుట అనేది చాలా ప్రాముఖ్యమైనది-మనము మన అడుగును ఎక్కడ వేస్తున్నాము మరియు మనము ఏ మార్గములో ముందుకు వెళ్లుచున్నామో అను విషయముల పట్ల చాలా శ్రద్ధ తీసుకోవడము అనేది చాలా ప్రాముఖ్యము.

మనము ఎక్కడికి వెళ్లుచున్నాము మరియు ఎందుకు వెళ్లుచున్నాము అనే వాటి విషయమై చాలా మెలకువగా నిలిచియుండుట ఎంతో ప్రాముఖ్యము. తరచుగా, మనము మన బలములను మరియు బలహీనతలను తేలికగా తీసుకుంటాము, దేవుడు మనము ఎక్కడ ఉండాలని అనుకుంటాడో దానికి దూరముగా ఒక తప్పటి అడుగు మనలను నడిపిస్తుంది అని మనము గ్రహించక పొరబడుచున్నాము.




## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుడానికి సహాయపడుతుంది!

మా చిరునామా :
ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా
ఫోన్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

కొన్నిసార్లు, తిరిగిరావడానికి అది కొన్ని సంవత్సరాలు కూడ తీసుకొనవచ్చును, మన విలువైన సమయాన్ని వృథా చేస్తుంది మరియు దేవుని ఆశీర్వాదములను దొంగిలిస్తుంది.

కాబట్టి, మన ప్రణాళికలను దేవుని సమర్పించడము మరియు ఆయన చిత్తముతో వాటిని అనుకూలముగా మలుచుట అనేది జ్ఞానముతో కూడినది. సామెతలు 16:9 మనకు జ్ఞాపకము చేయునదేమనగా, ఒకడు తాను చేయబోవునది హృదయములో యోచించుకొనును యెహోవా వాని నడతను స్థిరపరచును. మన దేవుడు అల్ఫా మరియు ఓమెగా అయి ఉన్నాడు- ఆయనకు గతము, ప్రస్తుతము మరియు భవిష్యత్తు తెలుసు. ఆయన మన సఫలతను మరియు మన ఓటములను చూచును. మనము సమస్తమును ఆయన చేతులలోనికి అప్పగించినప్పుడు, ఆయన ప్రణాళికలు ఎల్లప్పుడు మంచివియని మనము నిశ్చయతను కలిగియుండగలము, ఆయన మనలను ఎంతగానో ప్రేమించును. ఆయన మనకొరకు తన ప్రాణమును పెట్టాడు, తిరిగిలేచాడు, మరియు ఆయన సార్వభౌమాధికారమునందు విశ్వసించుటకు మనలను ఇప్పుడు పిలుచుచున్నాడు.

ఇది మన ప్రార్థనయై ఉండాలి. నీ వాక్యమునుబట్టి నా యడుగులు స్థిరపరచుము ఏ పాపమును నన్ను ఏలనియ్యకుము. కీర్తనలు 119:133. నా యౌవన స్నేహితులందరిని, నేను బతిమాలుకొనుచున్నదేమనగా- మీ యౌవనములోనే మీ మార్గములను ప్రభువునకు సమర్పించుము. మీరు ఎప్పటికిని దాని విషయమై చింతించరు.

## 4. ధనాపేక్షకు వ్యతిరేకముగా కాపాడుకొనుట!

ఆశయం మరియు దురాశ మధ్య చాలా సన్నని గీత ఉంది. ఆశయం ఆరోగ్యకరమైనది, అయితే దురాశ నాశనకరమైనది. యేసు తానే ఈ విధముగా హెచ్చరించాడు. ఏవిధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి. లూకా 12:15.

లోభము అనగా ఎక్కువ సంపద, సొత్తులు, లేక వ్యక్తికి అవసరమైన దానికంటే ఎక్కువ అధికారమును కోరుట, లేక ఎక్కువ ఆహారము కావాలని అత్యధికమైన కోరిక లేక అవసరమైన దానికంటే ఎక్కువ నీరును కోరుకొనుట అని ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ నిర్వచనము చెప్పినది. అత్యధికము, బలమైన కోరిక మరియు అవసరమైనదానికంటే ఎక్కువగా కోరుకొనుట అను పదములను గమనించుము. ఇవి ఆశయము నుండి లోభత్వమును వేరుచేస్తాయి.

సంతృప్తి కలిగియుండాలని బైబిల్ మనకు బోధిస్తున్నది, ఇది లోభత్వమునకు పూర్తిగా వేరైయున్నది లేక నిరంతరము ఎక్కువ కావాలనే కోరికకు వ్యతిరేకముగా ఉన్నది. ధనాపేక్షలేనివారై మీకు కలిగినవాటితో తృప్తిపొందియుండుడి. నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే సెలవిచ్చెను గదా. హెబ్రీ 13:5.

మన సంతృప్తి మనము కోరుకొను సమస్తము మన కళ్ళముందు ఉన్నదానిని బట్టి కాదు. బదులుగా, సమస్త ప్రపంచమును తన స్వాధీనములో ఉంచుకొన్న మరియు దాని సంపదను తన చేతులలో పెట్టుకొన్న దేవుని నుండి వస్తుంది అని తెలుసుకోవడము నుండి వస్తుంది. ప్రతి పరిస్థితిని స్వాధీనములో ఉంచుకొను శక్తి కలిగినవాడు ఆయన మరియు మన మేలుకై సమస్తమును సమకూడి జరిగించువాడు. మనలను ఎప్పటికిని విడువను మరియు ఎడబాయనని ఆయన మనకు వాగ్దానము చేశాడు. ఆయన మనలను మార్గమధ్యములోనే విడిచిపెట్టడు, మార్గమంతటిలో నమ్మకముగా ఆయన మనలను చూచును-కాబట్టి మనము ఆయనను పూర్తిగా విశ్వసించగలము.

దేవుడు తన ఏకైక కుమారుడిని అప్పగించుటకు వెనకతీయలేదు అయితే పాప మరియు శాప దాసత్వమునుండి మనలను విడిపించుటకు తన్ను తాను అప్పగించుకొనుటకు ఆయనను అనుగ్రహించాడు. ఇది చేసిన దేవుడు మన జీవితములోని అక్కఱలను తీర్చకుండ ఉంటాడా? తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? రోమా 8:32. ప్రియమైన సోదర మరియు సోదరీమణులారా, ధైర్యము తెచ్చుకొనుము. ఆయన యెహోవా యీరేగా ఉన్నాడు-మనకు సమస్తమును అనుగ్రహించువాడు. తన మహైశ్వర్యము చొప్పున మన ప్రతి అవసరమును తీర్చుటకు ఆయన సామర్థ్యము గలవాడైయున్నాడు. ఆయనను పట్టుకొనుము, విశ్వసించుము, మరియు ఆయన తన పరలోక సమృద్ధిచేత మిమ్ములను ఆశీర్వదించును.

మనలను మనము కాపాడుకోవలసిన గొప్ప ప్రమాదములలో ఒకటి ధనాపేక్ష. ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము... 1 తిమోతి 6:10. లేఖనము మనకు జ్ఞాపకము చేయునదేమనగా, ద్రవ్యము నపేక్షించువాడు ద్రవ్యముచేత తృప్తినొందడు, ధనసమృద్ధి నపేక్షించువాడు దానిచేత తృప్తి నొందడు, ఇదియు వ్యర్థమే. ప్రసంగి 5:10. ధనమును అపేక్షించువాడు ఎప్పటికిని సంతృప్తిగా ఉండడు.

దయచేసి అర్థము చేసుకొనుము- ధనమే సమస్యకాదు. జీవించడానికి, కష్టపడి పనిచేయడానికి, మరియు మన కుటుంబములకు కావలసిన వాటిని అనుగ్రహించడానికి మనకు ధనము అవసరము. అయితే మన ఆత్మ సంబంధమైన జీవితములో, మన కుటుంబములో, లేక దేవుని రాజ్యమునకు మన సమర్పణలో ధనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లయితే, అది సమస్యగా మారుతుంది. దేవునితో నీవు గడుపు సమయమును తీసివేసేదిగా, సహవాసమును నిర్లక్ష్యము చేసేదిగా లేక ఆయనతో మీ నడక విషయములో రాజీపడేటట్లు చేసేది మీ ఉద్యోగము మిమ్ములను నడిపిస్తున్నట్లయితే ఆ ఉద్యోగమును గురించి ప్రార్థించి ఆలోచించవలసిన అవసరము ఉన్నది.

## 5. నీకు అప్పగింపబడినదానిని కాపాడుకొనుము.

ఓ తిమోతి, నీకు అప్పగింపబడినదానిని కాపాడుము... 1 తిమోతి 6:20.

దేవుడు నీకు అప్పగించినదానిని గురించి ఆలోచించుము! బయటి ప్రభావమునుండి దానిని కాపాడుటకు జాగ్రత్తగా ఉండుము. అది మీ కుటుంబము, మీ పని, మీ ఆర్థికపరిస్థితులు, మీ పిలుపు, మీ అభిషేకము లేక మీ పరిచర్య - మీ జీవితముతో వీటినన్నిటిని కాపాడుకొనుము!

తన ఒక తలాంతును దాచిపెట్టిన ఒక దాసునివలె ఉండవద్దు. మన చేతులలో పెట్టినదానిని అభివృద్ధి పరచాలని ఆయన కోరుకొనుచున్నాడు. మీకు కలిగినదానిని నమ్మకముగా ఉపయోగించుము. అదే సమయములో, దేవుడు మీకు అప్పగించినదానిని ఇతరులకు అనుగ్రహించడము కూడ చాలా ప్రాముఖ్యము. లేఖనము సెలవిచ్చునదేమనగా.....నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము. 2 తిమోతి 2:2.

ప్రియమైన స్నేహితులారా, దేవుడు మన కొరకు ఏమి చేశాడో దానిని మనము ఇతరులకు బోధించుటకు పిలువబడ్డాము- మన పిల్లలు, తరువాయి తరము, మరియు మన చుట్టు ఉన్నవారు. దేవుడిని నిత్యము మహిమపరచేవిధముగా వారసత్వమును నీ వెనుక విడిచిపెట్టుము.

## 6. చక్కగా ముగించుటకు మరియు బహుమానమును పొందుకొనుటకు నీ నడకను కాపాడుకొనుము!

అనేకమంది చక్కగా ప్రారంభము చేస్తారు, అయితే మార్గములో ఎక్కడో ఒకచోట వారు గురిని కోల్పోవుదురు. దృఢముగా ముగించడానికి పట్టుదల అనేది చాలా ప్రాముఖ్యము. అది బైబిల్ చదవడమే కావచ్చును, ప్రార్థించడము, సేవచేయడము. లేక మంచి క్రియలను చేయడము, నమ్మకత్వము దినదినము ప్రాముఖ్యమైనది.

ఇటీవలే, నేను ఒక యౌవనుడిని కలిశాను ఆ యౌవనుడు క్రీస్తుతో నడుచుటను ప్రేమించుచున్నట్లుగా నాతో చెప్పాడు అయితే సమతుల్యతను కాపాడుకొనుటకు పోరాడుచున్నాను. కొన్ని రోజులు తాను ఆయన సన్నిధిలో గంటలు గడుపుచుండటము చేత తాను ఆయనకు సమీపముగా ఉన్నానని భావిస్తున్నాను - బైబిల్ చదవడము, ప్రార్థించడము, ఆరాధించడము, మరియు సువార్త పాటలు వినుట మరియు

తరువాయి భాగము 7వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## అక్టోబర్ 19 2025 నుండి 2025 నవంబర్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

అక్టోబర్ 19. బైబిల్స్ మరియు ప్రపంచవ్యాప్తముగా క్రైస్తవ సాహిత్యమును ముద్రించు వారి యొక్క అవసరతలనుబట్టి

అక్టోబర్ 20. మా ఉపసంపాదకులు మరియు వారి సహకారుల యొక్క కాపుదలను బట్టి

అక్టోబర్ 21. సువార్తను పలురకములైన పరిచర్యల ద్వారా వ్యాపింపజేయుటలో మా సీనియర్ పాస్టర్ యొక్క సమర్పణను బట్టి

అక్టోబర్ 22. ఇతర పరిచర్యలకు కూడ సహకారము అందించుటకు మేము బలపరచబడినందుకు

అక్టోబర్ 23. మా ఉప సంపాదకులు మరియు వారి కుటుంబములమీద ఆశీర్వాదములను బట్టి

అక్టోబర్ 24. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యందు మా సండే స్కూల్ పిల్లల కార్యక్రమములో నూతన విద్యార్థులు ప్రవేశించినందుకు.

అక్టోబర్ 25. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు యొక్క అభివృద్ధిని బట్టి

అక్టోబర్ 26. మా సహకారులు మరియు పరిచర్యలో వారి పాలుపంపులను బట్టి

అక్టోబర్ 27. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, మరియు సువార్త భాగస్వాములు, వారి కుటుంబములమీద దేవుని కనికరమును బట్టి

అక్టోబర్ 28. నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క అన్ని కార్యక్రమములు చక్కగా జరుగుటలో దేవుని కనికరమును బట్టి

అక్టోబర్ 29. మా ప్రధాన సంఘములో యౌవన పరిచర్య అభివృద్ధిని బట్టి

అక్టోబర్ 30. మా మిషనరీలు మరియు వారి కుటుంబములమీద ఆశీర్వాదములనుబట్టి

అక్టోబర్ 31. మా ప్రధాన సంఘములో పురుషుల మీటింగ్‌యందు దేవుని ఆశీర్వాదమును బట్టి

నవంబర్ 01. గత నెలలో మా ఆర్థిక మరియు ఆత్మసంబంధమైన అక్కరలన్నియు తీర్చినందుకు

నవంబర్ 02. మా సువార్త ముద్రణాయంత్రము నిరంతరము పనిచేయుచున్నందున మరియు దాని పని, పనివారి సమర్పణను బట్టి

నవంబర్ 03. మా పరిచర్యలన్నిటిలో దేవుని నడుపుదలను బట్టి.

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

నవంబర్ 04. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల సమర్పణ మరియు క్రమశిక్షణ కొరకు

నవంబర్ 05. ఐక్యత మరియు సమాధానము అన్ని దేశాల మధ్యలో ఉండునట్లు

నవంబర్ 06. ప్రతిధ్వనించు పిలుపు విశ్వాసుల యొక్క క్షేమము మరియు ప్రధాన సంఘము మరియు దాని శాఖ సంఘముల యొక్క కుటుంబముల క్షేమము కొరకు.

నవంబర్ 07. పిల్లలు మరియు యౌవనులు మత్తు పదార్థముల దాసత్వమునుండి కాపుదలను పొందుటకు.

నవంబర్ 08. మా ఉప సంపాదకులు మరియు వారి కుటుంబముల ఆరోగ్యము మరియు క్షేమము కొరకు

నవంబర్ 09. ప్రపంచవ్యాప్తముగా పిల్లల అక్రమ రవాణా నిలిపివేయబడునట్లు

నవంబర్ 10. అన్ని క్రైస్తవ పరిచర్యలలో సమృద్ధిగా సూచనలు, అద్భుతములు, గొప్ప సూచక్రియలు జరుగునట్లు

నవంబర్ 11. మన భాగస్వాములు, రాష్ట్ర కో-ఆర్డినేటర్లు, మరియు వారి కుటుంబముల కొరకు

నవంబర్ 12. ప్రపంచములోని అనేక దేశాలలో సంభవిస్తున్న ఆర్థిక మాంద్యము నుండి విడుదల కొరకు

నవంబర్ 13. దేవుని రాజ్యమును భూమిమీద కట్టుటకు కేంద్రీకరించబడిన దర్శనము కలిగియుండునట్లు

నవంబర్ 14. దారిద్రరేఖకు దిగువనున్న మరియు అణగద్రొక్కబడిన ప్రజలు ఆర్థికముగా అభివృద్ధి చెందునట్లు

నవంబర్ 15. ప్రపంచవ్యాప్తముగా మిషనరీల మీద దైవిక కాపుదల ఉండులాగున

నవంబర్ 16. దేవుని పట్ల భయభక్తులు కలిగిన నాయకులచేత ప్రతి దేశము నడిపించబడునట్లు

నవంబర్ 17. మా ఆర్థిక అవసరతలు, జీతములు, ముద్రణా సరఫరా, పోస్టేజ్, మరియు మా పరిచర్యలకు సంబంధించిన సరఫరా అను మొదలగువాటి అక్కరలు తీర్చబడునట్లు.

నవంబర్ 18. విశ్వాసులందరి హృదయములు వెలిగించబడునట్లు.

# ప్రత్యేక కార్యక్రమములు!

## సాధకుల బహుమానములు!

మా తోటి పనివారికి ఏప్రిల్ 27, 2025వ తేదిన వారి నమ్మకత్వము, శ్రద్ధతో కూడిన పని మరియు గౌరవప్రదమైన నెరవేర్పులను వారి వారి పనులు మరియు పరిచర్యలలో గుర్తించి సాధకుల బహుమానములు అనుగ్రహించబడ్డాయి-సహోదరి. నాగజ్యోతి, బిషియస్, గౌరవనీయురాలైన జశ్రీ అగ్నేస్, మరియు సహోదరి. పి. మేరి మర్గరేట్. ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల ద్వారా బహుమతులు ఇవ్వబడ్డాయి.

## పరిచర్య బహుమతులలో గౌరవప్రదమైన డాక్టరేట్!

పరిచర్యలో డాక్టరేట్ బహుమతులు సీనియర్ అడ్వకేట్ యన్. బాలాజీ, రెవరెండ్. మోతిస్ వినోత్, మరియు సహోదరి. ఏంజెలిన్ సెల్వకుమారి హెన్రీ అనువారికి ఆగస్టు 10, 2025వ తేదిన అనుగ్రహించ-బడ్డాయి. వారి విజాయితీ, నమ్మకత్వము, మరియు ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల ద్వారా దేవుని పరిచర్యలో సమర్పణతో కూడిన వారి సేవకు గుర్తింపుగా ఇవ్వబడ్డాయి.







Senior Advocate N. Balaji, Rev. M. Mothis Vinoth and Sis. Angeline Selvakumari Henry got Doctorate in Ministry

## ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల 57వ వార్షికోత్సవము!

ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల 57వ వార్షికోత్సవ జ్ఞాపకార్థముగా ప్రత్యేక సభలు మా ప్రధాన సంఘంములో ఆగష్టు 10, 2025 తేదిన నిర్వహించబడ్డాయి. రెవరెండ్. డాక్టర్. స్టీఫెన్ దేవకుమార్ మరియు రెవరెండ్. డాక్టర్. జె.డి. చార్ల్స్ అనేవారు ముఖ్య ప్రసంగీకులు. సభలు దేవుని నామ మహిమార్థమై జరిగాయి.





Rev. Dr. Stephen Devakumar and Rev. Dr. J. D. Charles - Special Speakers

## పిల్లలయొక్క సమర్పణ!

సహోదరుడు. మోహన్ మరియు సహోదరి రేచెల్ కుమారుడైన జాబేజ్ జీవన్ మరియు సహోదరుడు సిమ్సోన్ మరియు సహోదరి ఎస్తేరిల కుమారుడైన బెనెటిక్‌ల కొరకు పిల్లల యొక్క సమర్పణ కార్యక్రమము నిర్వహించబడినది.



Jabez Jevaan, son of Bro. Mohan & Sis. Rachel



Benetic son of Bro. Simson & Sis. Esther.

## Dip.Th. & B.Th. Courses!

సాధకమైన పరిచర్యకొరకు విద్యార్థులను బలపరచి, సిద్ధపరచుటకు చేపక్ మరియు సంతోష-పురమునందు ఉన్న నెహెమ్యా బైబిల్ కళాశాలల యందు డిప్లమో ఇన్ థియాలజీ మరియు బ్యాచలర్ ఆఫ్ థియాలజీ కోర్సులు ప్రారంభించబడ్డాయి.



Nehemiah Bible College students in Chepauk



Nehemiah Bible College students in Santhoshapuram


ECHO OF HIS CALL REACHING NATIONS SINCE 1969

**NEHEMIAH BIBLE COLLEGES,**

Chepauk & Santhoshapuram, Velachery Chennai.

Qualification : 10th Standard & above

Rush for admission! Medium : Tamil (Part Time)

Hindi (Residential) (Sponsorship Available)

Diploma in Theology

Recognised by International Christian Leaders & Senior Pastors for the past 56 years

Contact : The Chairman, Nehemiah Bible College.

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.

Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858

E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Branch Churches: Santhoshapuram, Balaji Nagar & Velachery
7. Great Commission Partners (Network of Pastors)
8. Training Programmes – Seminars & Retreats
9. Crusades
10. Literature Distribution and Follow Up
11. Gospel Printing Press - Publications
12. St. Paul's Matriculation School - Village English High School
13. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
14. **Early Morning Service : 5.30 a.m. Sunday**
15. **Preliminary Service : 8.00 a.m. Sunday**
16. **Tamil Service : 8.30 a.m. Sunday**
17. **Youth Meeting : 11.00 a.m. Sunday**
18. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
19. **Telugu Service : 4.00 p.m. Sunday**
20. **Hindi Service : 5.00 p.m. Sunday**
21. **Tamil & English Service : 6.00 p.m. Sunday**
22. Feedback Time : 7.30 p.m. Sunday
23. Women's Prayer : 5.30 p.m. Wednesday
24. Men's Prayer : 7.30 p.m. Friday
25. Discipleship Meeting : 6.00 p.m. Saturday
26. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
27. Special Holy Communion : 6.00 a.m. $1^{st}$ day of each month
28. Ministers' Meeting : 5.30 p.m. First Saturday
29. Parents' Prayer : 4.00 p.m. First Sunday
30. Night Prayer : 9.30 p.m. Third Friday
31. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
32. Holy Communion : Second Sunday Service
33. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
34. Staff Devotion : 9.00 a.m. daily
35. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

4వ పేజి తరువాయి భాగము...

వర్తమానములు వినుట ద్వారా. అయినప్పటికి ఇతర రోజులలో, తన మనస్సు బైబిల్ తెరచుటకు లేక దాని గురించి ఆలోచించుటకు కూడ చాలా అనక్తిలేని స్థితిలో ఉంటుంది. ఈ సమస్యపట్ల వ్యవహరించడము ఏ విధముగా అని అతడు నన్ను అడిగాడు.

మీలో కొందరు ఇదే విధముగా భావిస్తు ఉండవచ్చును. నేను అతనికి ఈ విధముగా చెప్పాను: ఇది ఒక ఉచ్చు, మీరు ఇందులోనే నిలిచియుండకూడదు. ఉద్దేశపూర్వకమైన ఎంపిక ద్వారానే దీనినుండి బయటికి రాగలము- నిరంతరము ముందుకు వెళ్ళడము, నమ్మకముగా నిలిచియుండుట, మీరు ఎటువంటి భావనకు లోనైన ముందుకు వెళ్లటము.

కొన్నిసార్లు, మీరు ఉద్దేశపూర్వకముగా ప్రవర్తించవలసిన అవసరత ఉన్నది - దానిని ఇష్టపడుచు-న్నట్లు మీరు భావిస్తున్నారని కాదు, అయితే అది అత్యవసరము కాబట్టి. కొన్నిసార్లు, మనము నటించు-చున్నట్లుగా అది కనిపించవచ్చును, అయితే వాస్తవమునకు, మనము అనుసరించుచున్నాము. స్థిరత్వము క్రమశిక్షణను కోరుకొంటుంది, మరియు క్రమశిక్షణ ఖచ్చితముగా ఉద్దేశపూర్వకమైనదై యుండాలి, లేకపోతే, మనము గురిని తప్పుతాము.

అందుకొరకే బైబిల్ మనకు బోధించుచున్నదే-మనగా - మనము దేనిని ప్రారంభించామో, ఖచ్చితముగా దానిని పూర్తిచేయాలి - ఎలయనగా అప్పుడే మన కష్ట-ములకు మనము బహుమానములను పొందుకొన-గలము. మేము మీ మధ్యను నెరవేర్చిన కార్యములను పోగొట్టుకొనక మీరు పూర్ణఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. 2 యోహాను 1:8.

పరుగు పందెమును నమ్మకముగా పరుగెత్తు-టకు ప్రభువు మమ్ములను బలపరచునుగాక. ఆయన మనలను పిలిచిన పనిని పూర్తిచేయుటకు ఆయన మనలను బలపరచునుగాక, అప్పుడు ప్రధాన దూత శబ్దముతో యేసు-క్రీస్తువారు తిరిగి వచ్చినప్పుడు మన బహుమానమును మనము పొందుకుంటాము!

తరువాయి భాగము 9వ పేజీలో

### తప్పు

2025 ఆగస్టు మాసములోని ఆర్టికల్‌నందు మొదటి పేజి, మొదటి పేరాలో, 79వ స్వాతంత్ర్య దినోత్సవమునకు బదులుగా 75వ స్వాతంత్ర్య దినోత్సవము అని చెప్పడము జరిగినది. - ముఖ్య సంపాదకుడు

### ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

### పన్ను మినహాయింపు

పేద మరియు అనాధ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

**Account Name : ECHO OF HIS CALL EDUCATIONAL TRUST**
**Account Number : 1023 2923 805**
**Bank Name : STATE BANK OF INDIA**
**Branch : TRIPLICANE, CHENNAI - 600 005**
**IFSC Code : SBIN 0000249**
**SWIFT Code : SBI NIN BB 455**



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## బలహీనుల ప్రార్థనకు దేవుడు జవాబును అనుగ్రహించును!



10-08-1969 నుండి దేవుని కృపచేత, నేను నా సువార్త పరిచర్యను పరిచర్య శిక్షణతో, సువార్త కరపత్రికలను పంచుటతో, ప్రార్థన సభలను నడిపించుట మరియు సంఘములలో దేవుని వాక్యమును ప్రకటించడముతో ప్రారంభము చేశాను.


నన్ను దేవుని సేవకుడిగా ఎవరు గుర్తించలేదు, ఏలయనగా నేను యౌవనస్థుడిగా మరియు పరిచర్యకు నూతనమైన వ్యక్తిగా ఉంటిని. అంతేకాకుండ పరిచర్యలో నిరంతరము కొనసాగుటకు ఆర్థిక పరిస్థితి చాలా ఆటంకముగా ఉండెను. తత్ఫలితముగా నేను అనేక మైళ్లు ప్రతి రోజు నడవవలసియుండెను మరియు నా పరిచర్యను కొనసాగించవలసి యుండెను. కాబట్టి దీర్ఘకాలికముగా నడుచుట మరియు అలసిపోనియుండుట నా పరిచర్యలో భాగమై యుండెను. పరిచర్య కొరకు సాధనములు కొనుటకు మరియు పరిచర్య చేయుటకు ఆర్థిక ఇబ్బంది ఒక పెద్ద సమస్యగా ఉండెను.

నా పరిచర్య ప్రారంభమునుండి నా స్నేహితులనుండి కాని బంధువుల నుండి కాని ఎటువంటి సహకారమును అడుగకూడదని నేను బలమైన మనస్సును కలిగియుంటిని. ఏలయనగా ఆయన నన్ను పిలిచిన విధముగా దేవుడు తన పనికొరకు నాకు అనుగ్రహించవలసియున్నది. ఈ నియమమునకు నేటివరకు హత్తుకొని-యుండుటకు దేవుడు నాకు సహాయము చేశాడు. ఈ నియమమును అనుసరించుచున్న కారణమున నేను వర్ణించలేని కష్టములను మరియు సవాళ్లను ఎదుర్కొన-వలసియుండెను.



నేను మానసికముగా మరియు శారీరకముగా ఒక ప్రత్యేకమైన పరిస్థితిలో నిర్వహించలేని విధముగా ప్రభావమునకు గురియయ్యాను. నా బంధువు శ్రీ. స్వర్ణరాజ్, నాకు రవాణా డిపార్టుమెంటులో ప్రభుత్వ ఉద్యోగము రావాలని ప్రయత్నము చేశాడు. మరియు మతికోడ్‌లోని పాలపల్లమ్-సంఘ దేవుని సేవకుడు సహోదరుడు కొల్లిన్స్ మరియు నా స్నేహితుడు నాకు ప్రైవేటు ఉద్యోగము రావాలని గట్టిగా ప్రయత్నము చేశారు. వారి ఇద్దరి ప్రయత్నము వ్యర్థమయ్యాయి.

అటువంటి పరిస్థితిలో, 17.05.1971న నేను ఉపవాసము చేయుచున్న సమయములో ప్రభువు ఆత్మ శాశ్వత ఉద్యోగము కొరకు ప్రార్థించుటకు నన్ను బలముగా నడిపించినది. ప్రార్థన ఫలితముగా, నేను ఈ విధముగా బలమైన మాటలను నిశ్చయముగా పొందుకున్నాను, నెలలోపలే నేను నీకు శాశ్వత ఉద్యోగమును అనుగ్రహించుదును మరియు నీవు దానితో జీవించగలవు. లేఖన ప్రకారముగా, ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము. 1 యోహాను 5:14,15.నేను నూతన ఉద్యోగమును పొందుకున్నానని విశ్వసించి, ఆ ఉద్యోగములో ప్రవేశించుటకు సాధ్యమైనంతగా అన్ని విధములుగా సిద్ధపడ్డాను. నా కార్యక్రమములను చూచిన అనేకులు నా మానసిక స్థితిను గురించి సందేహించడము ప్రారంభము చేశారు. అయితే వారిని గురించి పట్టించుకోకుండ, నేను దేవుని యందు పరిపూర్ణముగా విశ్వసించాను.





దినములు గడిచిన కొలది, నేను ప్రతిదినము పోస్టుమ్యాన్ కొరకు ఆసక్తితో ఎదురుచూచుచుంటిని. నెలంత గడిచిన తరువాత, సరిగ్గా 18.06.1971న నేను ప్రభువు మీద విశ్వాసముతో తపాలా కార్యాలయమునకు వెళ్లాను. పోస్టుమ్యాన్ శ్రీ నెల్లైఅప్పన్ నన్ను చూచిన వెంటనే, నాకు ఎటువంటి పోస్టు రాలేదని సైగ చేశాడు. అయినప్పటికి దేవుని వాగ్దానమును హత్తుకొని, నేను అక్కడే కూర్చొని ప్రార్థించుచుంటిని. నేను ఆశ్చర్యమునకు గురియయ్యే విధముగా, కొన్ని నిమిషములలోనే, అదే పోస్టుమ్యాన్ నాతో, శ్యామ్ నీకు రిజిస్టర్డ్ పోస్టు వచ్చినది, సంతకము చేసి తీసుకొనుము అని చెప్పాడు.

యేసుక్రీస్తు మన కొరకు గొప్ప కార్యములు చేసియున్నాడు(కీర్తనలు 126:3). కన్నీళ్లు విడుచుచు విత్తువారు సంతోషగానముతో పంటకోసెదరు (కీర్తనలు 126:5).

************





*Farewell by Mr. A. Shenbagam B.E., Chief Inspector of Factories with my co-workers at the time of leaving my Government job in 1994*



*My co-workers when I left my Government job - 1994*

ఆ ఉత్తరమును నేను తెరచినప్పుడు, చెన్నైలోని తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయమునుండి అపాయింట్ లెటర్‌గా నేను కనుగొన్నాను, లేబర్ డిపార్టుమెంటులో జాయిన్ కమ్మని తెలియజేశారు. కొన్ని సంవత్సరముల క్రితము నేను పరీక్ష వ్రాసిన ఫలితము ఇది. అది నా ఆసక్తితో కూడిన ప్రార్థన ద్వారా త్వరపెట్టబడినది మరియు ఆశ్చర్యకార్యము జరిగినది. అవును, ప్రార్థన అనునది ఒక అద్భుతమైన ఆత్మసంబంధమైన ఆయుధము.

నేను చెన్నైకి సంతోషముగా వచ్చి ఉద్యోగములో ప్రవేశించాను. ఉద్యోగము ద్వార నేను పొందుకొను జీతములో ఎక్కువ భాగము నా పరిచర్యలో ఉపయోగించేవాడిని. దేవుని కృపను బట్టి మరియు మనుష్యుల దయవలన, ప్రభుత్వము సేవతో పాటు నా పరిచర్యను కూడ కొనసాగించుటకు ప్రభుత్వము నాకు ప్రత్యేకమైన అనుమతిని అనుగ్రహించారు. తరువాత 1994వ సంవత్సరమున, నిరంతర పరిచర్య కొరకు ప్రభుత్వ ఉద్యోగమును విడిచిపెట్టమని ప్రభువు నాకు ఆజ్ఞాపించాడు మరియు నేను ఆయన పిలుపునకు లోబడి పూర్తికాల పరిచర్యలో ప్రవేశించాను.

మన దేవుడు దయాళుడు! ఆయన క్రమశిక్షణ కలిగినవాడు! ఆయనను గట్టిగా హత్తుకొనుము!! మీరు విజయమును సంపాదించుకొందురు.!!!. ఆయన మిమ్ములను ఈ రోజు ఎంతో శ్రద్ధతో గమనిస్తు ఉన్నాడు.

ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని పూర్ణశాంతిగలవానిగా చేయుదువు ఏలయనగా వాడు నీయందు విశ్వాసముంచియున్నాడు. యెషయా 26:3

************

7వ పేజి తరువాయి భాగము...

## 7. దేవుని వాక్యమును వ్యతిరేకించువారికి వ్యతిరేకముగా నిన్ను నీవు కాపాడుకొనుము!

తుదకు, దేవుని రాజ్యమును ఎదిరించువారికి వ్యతిరేకముగా మనలను మనము కాపాడుకోవాలని లేఖనము సెలవిచ్చుచున్నది. పౌలు తిమోతిని ఈ విధముగా హెచ్చరించాడు. అతని విషయమై నీవును జాగ్రత్తగా ఉండుము. అతడు మా మాటలను బహుగా ఎదిరించెను 2వ తిమోతి 4:15.

తరచుగా, ప్రతి ఒక్కరిని ప్రేమించుమని మరియు ఓపిక కలిగియుండుమని బైబిల్ బోధిస్తున్న ప్రకారము, శక్యమైనంతమట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుము. - రోమా 12:18. సంఘములో మరియు సమాజములో, క్రీస్తు శరీరము యొక్క ఐక్యత విషయములో తక్కువ అంచన వేసే వారిని సహించటములో మనము అలసిపోయి మునిగిపోవుటకు రావచ్చును. అయినప్పటికి, ఇక్కడ పౌలు ఏ విధముగా దేవుని పనికి మరియు ఆయన వాక్యమునకు వ్యతిరేకముగా పనిచేసే వాని విషయములో హెచ్చరిస్తు-న్నాడో మనము చూస్తాము. మనలను మనము కాపాడుకోవాలని, మెలకువగా ఉండాలని, మరియు అబద్ధ బోధకు వ్యతిరేకముగా మెలకువ కలిగి నిలిచియుండాలని కూడ మనకు బోధించుచున్నాడు. ఈ చివరి దినములలో, బైబిల్ ఇప్పటికే మనలను హెచ్చరించిన ప్రకారము, అనేక బోధలు సత్యమును ప్రకటించుటకు బదులుగా, ప్రజల మనస్సులను మరియు కోరికలను సంతోషపరచడానికి ఇవ్వబడుతున్నాయి. వారి సంఘ సభ్యుల మనస్సులను గాయపరస్తామేమో అని సత్యము మాట్లాడుటకు ప్రసంగీకులు భయపడుచున్నారు. తత్ఫలితముగా, ప్రతి స్థాయిలో రాజీలు పడుటను చూస్తున్నాము.

మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను గదా అని పేతురు ధైర్యముగా ప్రకటించడ-మును చూచి అనేకసార్లు నేను ఆశ్చర్యమునకు గురియయ్యాను! అపొస్తలుల కార్యములు 5:29. ప్రశ్న ఏమిటనగా: ఎంతమంది నాయకులు మరియు విశ్వాసులు అటువంటి మాటలను చెప్పుటకు ఇష్టపడుచున్నారు ఈ రోజు? అన్ని అడ్డంకులను ఎదుర్కొనే ధైర్యము మనకు ఉందా? నేను ఈ వ్యక్తిని లేక ఈ తీర్మానమును అంగీకరించను ఏలయనగా ఇది దేవుని వాక్యమునకు వ్యతిరేకము అని ధైర్యముగా చెప్పే ధైర్యము మనకుందా? ఈ చివరి దినములలో ఇటువంటి సందర్భములలోనే మనలను మనము కాపాడుకోవాలని దేవుడు మనలను పిలుచుచున్నాడు.

ప్రియమైన స్నేహితులారా, మనలను మనము కాపాడుకొను విషయములో బైబిల్ మనకు సూచించు ఏడు ప్రదేశములను మనము వాక్యమునందు చూశాము. ఆయన వాక్యము కొరకు ధైర్యముగా నిలిచి మనలను మనము కాపాడుకొనుటకు కావలసిన ధైర్యము మరియు జ్ఞానమును దేవుడు మనకు అనుగ్రహించాలని నా ప్రార్థన- ఆయన రాకడ అతి సమీపముగా ఉన్నది.

దేవుడు మిమ్ములందరిని ఆశీర్వదించును-గాక!

**********

### గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**
దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.
కృతజ్ఞతలు
- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, ట్రాక్టులు, సదస్సులు, సామాజిక సేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్కు లేక డిమాండ్ డ్రాఫ్టు, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**
**on 6th OCTOBER , 2025**
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**